విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 22, డిసెంబరు 2023 4 పేజీలు

రిజిస్ట్రేషన్ పట్టాలుఇచ్చేంతవరకు పోరాటం: సిపిఎం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలో పేద, మధ్య తరగతి ప్రజలు నివసించే ప్రాంతాలలోని ఇళ్లకు " రిజిస్ట్రేషన్ పట్టాలు " ఇవ్వాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నెల్లూరు 16వ డివిజన్ గుర్రాల మడుగు సంఘంలో రిజిస్ట్రేషన్ పట్టాల కోసం, స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో " సామూహిక ధర్నా" పొజిషన్ సర్టిఫికెట్లనే పట్టాలుగా పంపిణీ చేస్తున్నారు. దళితులు, గిరిజనులు, మైనారిటీ పేదలు నివసించే ప్రాంతాలపై వివక్ష తగదు సిటీ నియోజకవర్గంలో పేదలు నివసించే ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ పట్టాలు లేవు.వారసులకు ఆస్తి బదలాయిం చాలన్న, రుణం కోసం బ్యాంకులో తనఖా పెట్టుకోవాలన్నా పొజిషన్ సర్టిఫికెట్ పట్టాలు పనికి రావు.రిజిస్ట్రేషన్ పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తాంఅని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు తెలిపారు.

అభ్యంతరకర ఫ్లెక్సీలను వెంటనే తొలగించండి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : నగరంలోని అభ్యంతర లక్షల వెంటనే తొలగించాలని కోరుతూ, నగర డిఎస్పి కు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ నగరంలో మీటింగ్ కోసం రాష్ట్ర నాయకులు తమ పార్టీ నాయకుల లక్ష్మీలను తాము ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఆ ఫ్లెక్సీలను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు అనుమతులు లేవని తొలగించారన్నారు. తమ పార్టీ నేతలతో కూడిన ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్, పోలీసు అధికారులు నానా రాద్ధాంతం చేశారన్నారు. నగర వ్యాప్తంగా అనుమతులు లేని పలు అభ్యంతర ఫ్లెక్సీలు తొలగించడంలో అధికారులు ఎందుకు వెనుకంజ వేస్తున్నారని విమర్శించారు. ఉన్నత చదువులు చదువుకొని ఐఎఎస్ కేడర్లో ఉన్న ఉద్యోగులు వీటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే నగర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, హేమచంద్ర యాదవ్, షాజహాన్, ఖలీల్, వర్షన్ కేశవ పాల్గొన్నారు.

పేదపిల్లలకు డిజిటల్ విద్యాబోధన ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:విద్యా వ్యవస్థలో సమూల మార్పులు ధనవంతుల పిల్లలతో సమానంగా పేద పిల్లలకు డిజిటల్ విద్యా బోధన కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు 8వతరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్ లుజిల్లాలో రెండో విడతలో రూ.64 కోట్ల విలువ చేసే 19168 ట్యాబ్ లు.మొదటి విడతలో రూ. 41 కోట్లతో 18153 ట్యాబ్ లు.రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అల్లూరి సీతారామ రాజు జిల్లా చింతపల్లి నుండి టాబుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, నెల్లూరు జిల్లా కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ పాల్గొని 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తోకూడినట్యాబ్ లనుపంపిణీ చేశారు.అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ నాడు-నేడు కింద పాఠశాలలో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు కల్పించడం, అమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా దీవెన,వసతి దీవెన,ఇంగ్లీష్ మీడియం,సబ్జెక్టుటీచర్ కాన్సెప్ట్ పథకాలు అమలు చేయడంతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది పాఠశాలలో సీట్లన్నీ భర్తీ అయి, అడ్మిషన్స్ క్లోజ్డ్ అనే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలు చేరుకున్నాయన్నారు.రాష్ట్రంలో పాఠశాలలో చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ. 620 కోట్ల రూపాయలతో బై జ్యూస్ ఫ్రీ లోడ్ కంటెంట్ తో కూడిన ట్యాబులు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నదన్నారు.ఇప్పటివరకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు రూ.1305 కోట్ల వ్యయంతో 9,52,925 మందికి ట్యాబ్లుఅందజేయడంజరిగిందన్నారు.మన జిల్లాలో మొదటి విడతలో 41 కోట్ల రూపాయలతో 18153 టాబ్‌లు అందజేయగా, రెండో విడతలో 64 కోట్లతో19168 ట్యాబులు పంపిణీ మొదలైందని, రాబోయే వారం రోజుల్లో పిల్లలందరికీ ట్యాబ్ లు అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు రెండు విడతలలో 125 కోట్లతో 37,321 ట్యాబ్లు అందజేసే కార్యక్రమం జరుగుతుందన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పిల్లలకు ట్యాబ్‌లు అందజేస్తారని మంత్రి తెలిపారు.

స్థితిమంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యా అవకాశాలు కల్పిస్తూ గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం

2లో

కావ్య కార్యాలయం వద్ద కోలాహలం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) కార్యాలయం వద్ద గురువారం సందడి వాతావరణం నెలకొంది. కావలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పదవి ఆయనను వరించబోతున్నదన్న సమాచారంతో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ప్రజల మనిషి, సాటి వాడికి సాయం చేసే తత్త్వం, మంచి మనసున్న వ్యక్తిగా క్రిష్ణారెడ్డి కి ప్రజల్లో మంచి పేరు ఉంది. ఆయన రానున్న ఎన్నికల్లో కావలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తే గెలుపు నల్లేరు మీద నడక అవుతుందనేది ప్రజల భావన. అందుకే నియోజకవర్గంలోని ప్రజలు అధిక సంఖ్యలో చేరుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. కావలి ఎమ్మెల్యే గా గెలుపొందడమే కాకుండా, ఉదయగిరి అభ్యర్థి ని కూడా గెలిపించగల సత్తా కావ్య క్రిష్ణారెడ్డి కి ఉంది.

సూరన్న సైన్యం నేతృత్వంలో జగన్ జన్మదిన వేడుకలు

గుండాల ఆదినారాయణ అధ్యక్షతన

కట్టువపల్లిలో అంబరానంటిన సంబరాలు...

40మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ..

విశాలాంధ్ర- మనుబోలు:ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా మండల పరిధిలోని కట్టు పల్లి గ్రామంలో గుండాల ఆదినారాయణ అధ్యక్షతన సూరన్న సైన్యం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సుమారు 40మంది విద్యార్థుల మధ్య భారీ కేక్ కటింగ్ చేసి విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సూరన్న సైన్యం మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదల కోసం నవరత్నాలు అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారని కొనియాడారు. ఏడు కొండల స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. సర్వేపల్లి నియోజవర్గం అభివృద్ధి కోసం "కాకాణి గోవర్ధన్ రెడ్డి" నిరంతరం పోరాడుతున్నారని తెలియజేశారు.ఈ జన్మదిన వేడుకలో కె.సాయి, బల్లి ,వెంకటయ్య,డి.పుష్కల్, అయ్యప్ప వి.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు

ఒంగోలు కలెక్టర్‌తో కలిసి టాబ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఒంగోలు కలెక్టరేట్ లోని స్పందన భవన్‌లో కలెక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు టాప్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, హాజరై.. కేక్ కట్ చేసి సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలనుజరుపుకున్నారు . అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు, టాబ్స్ పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారుఈరోజు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో టాబ్స్, %×ఖీ% ప్యానల్ బోర్డ్స్, టోఫెల్ శిక్షణ అందిస్తూ.. విద్యార్థులు విదేశాలకు వెళ్లి కూడా చదువుకోగలముఅనే ఆత్మ స్థైర్యం వారిలోముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నింపుతున్నారని అన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న వసతులతో విద్యార్థులు చక్కగా చదువుకొనిఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమేయర్,వైయస్ఆర్టిఎఫ్ రాష్ట్ర నాయకులు జాలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదపిల్లలకు డిజిటల్ విద్యాబోధన ప్రభుత్వ లక్ష్యం : మంత్రి కాకాణి

(మొదటి పేజీ తరువాయి)
అప్డేటెడ్, కాన్ఫిగరేషన్ పెంచి పిల్లలకు ట్యాబ్ లు అందజేస్తున్నదన్నారు. పిల్లల వద్ద ట్యాబులు ఉంటే అధ్యాపకుడు ప్రక్కన ఉన్నట్టేనని ఆయన పేర్కొన్నారు. ట్యాబ్ ఖరీదు రూ 17,500 కాగా, రూ 15,500 విలువ కలిగిన బైజ్యూస్ కంటెంట్ తో కలిపి రూ 33,000విలువైనట్యాబ్ ను అందిస్తున్నామన్నారు .పిల్లలకు డిజిటల్ విద్యా అందించాలని ట్యాబులు అందజేస్తుంటే కొంత మంది, దుష్ప్రచారం ప్రారంభించారని, అవరోధాలు సృష్టించి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని, ఇది మంచిపద్ధతి కాదని మంత్రి అన్నారు. పిల్లల విద్యకు అవసరం మేరకే టాబ్ లో కంటెంట్ ఉంటుందని పిల్లలకు అనర్ధాలు కలిగించేవి వుండవని చెడిపోయే అవకాశం లేదని మంత్రి పేర్కొన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అనేక సదుపాయాలు కల్పిస్తున్నారని, ప్రతిఒక్కవిద్యార్థినీ విద్యార్థిసద్వినియోగం చేసుకునితమప్రతిభను మెరుగుపరుచుకోవాలన్నారు.డిజిటల్ బోధన ద్వారావిద్యా ప్రమాణాలుపెరిగి విద్యార్థులకుఎంత ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ గంగాభవానిసమగ్ర శిక్షఏపీసి ఉషారాణివిద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు : ప్రజా నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శి జట్ల కొండూరు వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తులసి రామ్ జ్యోతి నగర్ గ్రామంలో ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలులో సీఎం జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ హరి గోపాల్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి పూలమాలవేసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి స్థానిక మీడియాతో సీఎం జగన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, అన్నమాల ప్రభాకర్ రెడ్డి, ముంగర రవీందర్ రెడ్డి, నవకోటి జిల్లా వైకాపా సేవాదళ్ సెక్రటరీ గుంజి రమేష్ ,మహేంద్ర వర్మ, దువ్వూరు సుధాకర్ రెడ్డి, చలగల దయాకర్, కోటేశ్వరరావు, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో ఘనంగా జగనన్న పుట్టినరోజు

విశాలాంధ్ర-జలదంకి: మండల కేంద్రమైన జలదంకి లోని స్థానిక బస్టాండ్ సెంటర్లో గురువారం వైఎస్ఆర్సిపి అధినేత, ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మండలం నలుమూలల నుంచి వైసీపీ నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి 51వ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ ను కట్ చేశారు. అందరికీ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇసుక మదన్మోహన్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సర్పంచ్ లు రావి ప్రసాద్ నాయుడు, బోడి మల్ల కృష్ణారెడ్డి, జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, పార్టీ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ దామెర్ల దేవదాసు, నాయకులు వల్లం రెడ్డి నరసారెడ్డి, గండు కృష్ణారెడ్డి, గుర్రం జగ్గయ్య నాయుడు, నన్నూరి ఆరోన్, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, గుమ్మడి రమేష్, కోర్సపాటి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడిలకు కాంగ్రెస్ మద్దతు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులో సిడిపిఓ ఆఫీస్ దగ్గర పోరాడుతున్న అంగన్వాడి హెల్పర్లు వర్కర్లు 11వ రోజు జరుగుతున్న నిరవధిక నిరసన దీక్షలో పాల్గొన్న నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి నిరసన తెలుపుతున్న వారికి సంఘీభావం తెలిపి అలాగే రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు పై కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్,జిల్లా కిసాన్ కాంగ్రెస్అధ్యక్షుడు ఏటూరిశ్రీనివాసులు రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగణేష్ బాబు, సిరిజ్వానటీయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి రాజేష్ రెడ్డి , మస్తాన్,నాగూర్,,సీత సుబ్బారావుతదితరులుపాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఓలేటివారి పాలెం: వలేటివారిపాలెం లో వైసీపీ మండలఅధ్యక్షులు పరిటాల వీరాస్వామి అధ్యక్షతన జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపీపీ పొనుగోటి మౌనిక ఆధ్వర్యంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51.వ జన్మదినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు ఇంటూరి హరిబాబు,వలేటివారిపాలెం ఉపసర్పంచ్ గురిజాల క్రిష్టయ్య,మండల జేసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు, అనుమోలు వెంకటస్వామి,దాసరి సింహాద్రి,ఈర్ల అనిల్ దండెబోయిన కిషోర్,పొట్టేళ్ల అంజయ్య,సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు,పూలిగుంట మాల్యాద్రి,ఎంపీటీసీ సభ్యులు చౌడ బోయిన యానాది,ప్రగడ వెంకటేశ్వర్లు,పల్లాల వెంకటేశ్వర్లు,బాపతు మాలకొండారెడ్డి, బొమ్మిరెడ్డి తిరుపతి రెడ్డి,దాచర్ల రాఘవ,ఎల్ఐసీ మాల్యాద్రి,పర్రె జగదీష్,పర్రె అంకయ్య, లింగాబత్తిన మాల్యాద్రి,అత్యాలయోహాను,ఉన్నం చిన్నబ్బాయి,కంచర్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెను పరిష్కరించాలి

30

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని చెప్పింది మీరే కదా? అప్పుడే మరిచారా.... అని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి అజయ్ కుమార్ ప్రశ్నించారు. అంగన్వాడీల నిరవధిక సమ్మె పదవరోజు చేరింది.స్థానిక తహాసిల్దార్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె పరిష్కరించనందుకు నిరసనగా 24మంది అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు రిలే నిరాహార దీక్షలు చేశారు. సమ్మె జయప్రదానికై జరుగుతున్న జిల్లా పర్యటనలో భాగంగా కందుకూరు వచ్చిన అజయ్ కుమార్ అంగన్వాడీల దీక్షలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మనకున్న సంపద, ఆదాయం ఏ రాష్ట్రానికి లేదని పేర్కొన్నారు.నిన్న గాక మొన్న అధికారం చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీలకు 18వేలు వేతనాన్ని ఇస్తానని, మినీ అంగన్వాడీ సెంటర్లను అప్ గ్రేడ్ చేసిందని,4 వేలు ఆయా పోస్టులు భర్తీ చేస్తావని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిందని, కానీ ఆంధ్ర లోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అలాంటి ప్రయత్నాలు చేయకపోవడం శోచనీయమన్నారు.ఈ దీక్షలు ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్,ఎస్.ఏ. గౌస్ లు మాట్లాడారు. సిఐటియు నాయకులు ఎస్ పవన్ కుమార్ ఉన్నారు.ఈ నిరాహార దీక్షలలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు ఆర్ సరస్వతి, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర నాయకురాలు ఏ అనురాధ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) కందుకూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కే రాజేశ్వరి, ఎస్.కె రహంతున్నీసా,ఏ. ప్రభావతి,ఆర్ శశికళ, ఏ అరుణ, ఎస్ సంపూర్ణ, కే రాధా, దామా అనూష, కే ఉమామహేశ్వరి, వి మస్తానమ్మ, కే మాధవి, కే మల్లేశ్వరి,బేబీ.ఝాన్సీ, కృష్ణమ్మ, కే.అరుణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

విశాలాంధ్ర-కందుకూరు: కనిగిరి భవిత కేంద్రాల్లోని దివ్యాంగ విద్యార్థులకు సుమారు రూ.30 నుంచి రూ.35 వేల విలువ చేసే ట్యాబ్ లను ప్రభుత్వం అందిస్తోంది, వారికి సులభతరంగా అర్థమయ్యే రీతిలో ప్రత్యేక యాప్ లను అందులో ఉంచినట్లు నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో పెంచలయ్య తెలిపారు. కందుకూరు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో డివిజన్ స్థాయిలోని అన్ని మండలాలలోని దివ్యాంగుల విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో ప్రత్యేక బీఈడీ టీచర్లకు, రిసోర్స్ పర్సన్లకు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపవిద్యాశాఖాధికారి ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్యాబ్ ల ద్వారా దివ్యాంగులు ఆధునిక సాంకేతికతను అలవర్చుకుంటారని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం డిజిటల్ విద్యను మరింత చేరువ చేస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఎంఈఓ కే సుబ్బారెడ్డి మాట్లాడుతూ శారీరక వైకల్యంతో బాధపడుతూ తోటి పిల్లలతో సమానంగా చదువుకోలేక తల్లడిల్లే చిన్నారుల బంగారు భవిత కోసం ప్రభుత్వం డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రత్యేక యాప్లతో కూడిన ట్యాబ్లను పంపిణీ చేశారు. వినికిడి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులందరూ ట్యాబ్లు వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను పొందు పరిచారని తెలిపారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ- 1 ప్రసాదరావు, ప్రత్యేక శిక్షకులు ప్రియాంక డివిజన్ పరిధిలోని ప్రత్యేక విద్య సహయకులు, ఐఈఆర్పీలు పాల్గొన్నారు.

హుండాయ్ కార్పొరేట్ కంపెనీకి 34 మంది ప్రకాశం విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : హైదరాబాద్ కేంద్రంగా ఎన్నో సర్వీస్ కేంద్రాలు కలిగియున్న హుండాయ్ కంపెనీ సర్వీస్ ఇంజనీర్లుగా 34 మందిని తమ విద్యార్థులను ఎంపిక చేసుకుందని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ లో ఉద్యోగం చేసేలా వారికి బుధవారం నియామక పత్రాలు అందాయన్నారు. ఏడాదికి రూ 2.40 లక్షల వార్షిక వేతనంతో వీరు పని చేయవలసి ఉంటుందని కంపెనీ హెచ్ ఆర్ లు సిద్ధిక్, కుతుబ్ వెల్లడించారు. మెకానికల్ విద్యార్థులు 24 మంది, ఎలక్ట్రికల్(%జుజుజు%) విద్యార్థులు 10 మంది మొత్తం 34 మందిని ఎంపికయ్యారని రామయ్య వివరించారు. మెకానికల్ డిపార్ట్మెంట్ నుండి ఒకే కంపెనీకి 24 మంది ఎంపిక కావడం తమ కాలేజీ విద్యార్థుల సమర్థతకు గీటురాయిగా నిలుస్తుందని టెక్నికల్ డైరెక్టర్ విజయ్ ప్రశంశించారు. భవిష్యత్తులో మెకానికల్ విద్యార్థులకు సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు దీటుగా అవకాశాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్లేస్మెంట్ ఆఫీసరు బాలకృష్ణ(%వీదీూ%), అకడమిక్స్ ఇన్ చార్జ్ ఎస్.ఎం. మీరావలి, మెకానికల్ లెక్చరర్ కే.కోటయ్యలు పాల్గొన్నారు.

జిల్లా వైకాపా సేవాదళ్ సెక్రటరీగా గుంజి నియామకం

విశాలాంధ్ర -మనుబోలు: వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆశీస్సులతో ఎన్నో ఏళ్లుగా పార్టీకి తమదైన శైలిలో సేవలందిస్తున్న మనుబోలు మండల గోవిందరాజపురం గ్రామానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ యువనేత గుంజి రమేష్ కు జిల్లా వైకాపా సేవాదళ్ సెక్రటరీగా పదవి వరించింది. గుంజి పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి మంత్రి కాకాని పట్టం కట్టారు. గురువారం మంత్రి కాకానిను కలసి శాలువా బొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర ప్రతినిధితో గుంజి రమేష్ మాట్లాడుతూ మంత్రి అడుగుజాడల్లో పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సర్వేపల్లిలో కాకాని గోవర్ధన్ రెడ్డి గెలుపే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన మంత్రి కాకానికి ధన్యవాదాలు తెలిపారు.

వైసిపి ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా దామెర్ల దేవదాసు

విశాలాంధ్ర-జలదంకి : వైయస్సార్సీపి ఎస్సి సెల్ నెల్లూరు జిల్లా జనరల్ సెక్రటరీగా దామెర్ల దేవదాసు నియమితుల య్యారు. కాంగ్రెస్ పార్టీ నాయకునిగా, అనంతర పరిణామాలతో వైఎస్ఆర్సిపి ఆవిర్భావం నుంచి పార్టీలో ఉంటూ, పార్టీ కోసం పనిచేశారు. దామెర్ల ఎంపిక పట్ల మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి తో పాటు, పలువురు మండల నేతలు హర్షం వ్యక్తం చేశారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న ఆక్స్ఫర్డ్ విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు మండల స్థాయిలో గురువారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలలో కందుకూరు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు . ఐ.శ్రుతి పదవ వ తరగతి, డి.రక్షణ తొమ్మిదవ వ తరగతి, కే సాయి సాహిత్య ఎనిమిదవతరగతిలు ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకుని జిల్లా స్థాయి కి ఎంపికయ్యారని విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన కరస్పాండెంట్ బి.వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్ర బాబు, డీన్-రామారావు, ప్రిన్సిపాల్స్ - మల్లికార్జున,నజీర్. ప్రత్యేకంగా అభినందించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ది హ్యాండ్ లూమ్ క్లాత్ మార్చంట్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో గురువారం జరిగిన దగుమాటి కృష్ణారెడ్డి - సుభాషిణి దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి వివాహ కార్యక్రమంలో కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులు విష్ణు వర్ధన్ రెడ్డి - సంధ్య లను ఆశీర్వదించారు.

రమణారెడ్డికి నివాళులు అర్పించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణం లోని 17వ వార్డు బుడంగుంట కు చెందిన పులిమి రమణారెడ్డి గారు మృతి చెందగా కావలి తెలుగుదేశం నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి గురువారం ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఆ భగవంతుడిని కోరారు..

వైయస్సార్ సిపి జిల్లా రైతు విభాగ కార్యదర్శిగా రావిప్రసాద్ నాయుడు

విశాలాంధ్ర-జలదంకి :వైఎస్ఆర్సిపి నెల్లూరు జిల్లా రైతు విభాగ కార్యదర్శిగా కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడుని ఉదయగిరి నియోజకవర్గం నుంచి నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం తాడేపల్లి నుంచి ఉత్తర్వులు వచ్చాయి. పార్టీ ఆవిర్భావ నుంచి ఎన్నో వడిదుడుకులను ఎదుర్కొని పార్టీకే అంకితమైన ప్రసాద్ నాయుడుకు పదవి ఇవ్వడం పట్ల మండల పార్టీ నేతలలో హర్షం వ్యక్తం అయింది. మండల పార్టీ కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, తమ్మినేని సతీష్, గుర్రం జగ్గయ్య నాయుడు తదితరులు రావి ప్రసాద్కు అభినందనలు తెలిపారు.

జలదంకిలో మండల స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-జలదంకి: మండల కేంద్రమైన జలదంకి లోని స్థానిక జెడ్ పీ ఉన్నత పాఠశాల లో గురువారం మండల స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఎంఈవో శ్రీధర్,ఎంఈఓ 2నాగేశ్వర రావు లు ప్రారంభించారు.మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు వారు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. వ్యక్తిగత విభాగంలో సోమవరప్పాడు జెడ్ పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి కి విద్యార్థిని తయారు చేసిన మస్కిటో రేపల్లె ప్రాజెక్టు జిల్లా స్థాయికి ఎంపిక అయింది. గ్రూప్ విభాగం లో బి. మోహిత్, వై. శాలింరాజ్ ప్రదర్శించిన నీటి యొక్క లక్షణాలను కొలిచే పరికరం, ఉపాధ్యాయ విభాగంలో ఏ.ప్రభాకర్ సైన్సు ప్రదర్శన ఇన్నోవేటివ్ టీచింగ్ మెటీరియల్ ఇన్ లైట్ అండ్ ఎలక్టిసిటీ అనే అంశం ఫిజిక్స్ విభాగం నుంచి జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యాయి.ఈ కార్యక్రమంలో జలదంకి జెడ్ పీ ఇంచార్జీ హెచ్ ఎమ్ మాల్యాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

యస్సి, ఎస్టీ పశుపోశకులకు సమీకృత దాన పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :రైతుభరోసా కేంద్రం మాచవరంలో యస్సి ఎస్టీ పశుపోశకులకు ఉచితంగా దానామృతం పంపిణీ చేయ టం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు పాల్గొ న్నారు. ఈ సందర్బంగా జరిగిన సదస్సులో మాచవరం ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి మాట్లా డుతూ శాసన సభ్యులు మహీదరరెడ్డి సూచన మేరకు తుఫాను సాయంగా అందించటం జరిగిందని పశు పోషకులకు ఉపయోగించుకోవటం సంతోషమని తెలిపారు. పర్యవేక్షణకు హాజరైన ప. స. సాఖ సహాయ సమాచాలకులు డా. కోటేశ్వరరావు మాట్లాడుతూ పశుపోశకులు ఈ దానాను నూ తగుమోతదులో వేసుకొని పాల దిగుబడి పెంచుకోవాలని సూచించారు. మండల పశువైద్యధికారి డా. ఎంతోటి. చెన్నకేశవులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి 145 మంది పశుపోషకులకు 100కేజీ ల చొప్పున పంపిర్హి చేయటం జరిగింది. గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఇంటూరి. మాధవరావు, జడ్పీటీసీ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

మర్రిపాడు -విశాలాంధ్ర :మండలకేంద్రం లోని జేసీఎస్ కార్యాలయం వద్దముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ప్రజల కోసం నిరంతరం ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఆత్మకూరులో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం తదితరర కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు , మండల వైసీపీ కన్వీనర్ బోర్ర సుబ్బిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి , సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి ,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు : 2024 సంవత్సరంలో మళ్ళీ వైకాపా గెలిచి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతాడని సర్వేపల్లి నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి విజయం సాధించి మరల మంత్రి పదవి చేపడతారని మండల వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరి గోపాల్ రెడ్డి జోష్యం చెప్పారు. స్థానిక కోదండరాంపురం వైఎస్ఆర్ బొమ్మ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకను గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ కీర్తిశేషులు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నేతలు పూలమాలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం పార్టీ నాయకుల సమక్షంలో కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. నెట్ కేఫ్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్. వైకాపా యువ నేత రెడ్డి సంఘ ఉపాధ్యక్షులు ముంగర రవీందర్ రెడ్డి. బీసీ నాయకులు కుడుముల వెంకటరమణయ్య గౌడ్ చల్లా నవకోటి మాట్లాడారు. ఈ బర్తే సెలబ్రేషన్ కార్యక్రమంలో వైకాపా నాయకులుసీనియర్ నాయకులు చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి.అనమాల ప్రభాకర్ రెడ్డి. దువ్వూరు సుధాకర్ రెడ్డి. అధికార ప్రతినిధి దాసరి మహేంద్ర వర్మ. సోషల్ మీడియా ఇంచార్జ్ గుంజి రమేష్. చలగల దయాకర్.కోసూరు కోటేశ్వర గౌడ్.కావేటి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్సిఎం పాఠశాల వార్షికోత్సవానికి ప్రత్యేక అతిథులుగా పసుపులేటి దంపతులు

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీలోని రోమన్ క్యాథలిక్ మిషన్ పాఠశాలలో గురువారం నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం మినీ క్రిస్మస్ వేడుకలలో ప్రముఖ పారిశ్రామికవేత్త త్రిపుర కంస్ట్రక్షన్ అధినేత పసుపులేటి సుధాకర్ సుగుణమ్మ దంపతులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు వారికి శాలువాలు కప్పి పూల వర్షంతో ఘనంగా ఆహ్వానం పలికారు క్రైస్తవ మత పెద్దలకు సుధాకర్ పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకున్నాడు అనంతరం ఆయన మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన గ్రామం చదువుకున్న పాఠశాలలో అతిథిగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నాడు పాఠశాలలో పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆధ్యాంతం తిలకించారు రాబోవు ఎన్నికలలో తాను శాసనసభ్యునిగా పోటీ చేస్తున్నానని గెలుపు ఓటములతో పని లేకుండా విద్యా వైద్యం ఉపాధికి పెద్దపీట వేస్తానన్నాడు ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొని పుట్టిన గడ్డ ఖ్యాతిని చాటి చెప్పాలన్నాడు పై కార్యక్రమంలో ఆయన వెంట ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు ట్రస్ట్ సభ్యులు పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు

ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51 జన్మదిన వేడుకలను పట్టణంలో నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలోగురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉదయగిరి పంచాయతీ బస్టాండులో 51 కిలోల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడే పథకాలేనని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు రాబోయే జన్మదినానికి మళ్లీ ముఖ్యమంత్రి పదవిని గిఫ్టుగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నందు అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని ఇలాంటి ముఖ్యమంత్రి దొరకడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ గానుగ పెంటపల్లి సీఎం ఓబుల్ రెడ్డి,జడ్పిటిసి మోడీ రామాంజనేయులు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ గాజుల తాజుద్దీన్,మాజీ మండల అధ్యక్షులు చేజర్ల సుబ్బారెడ్డి, శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి, దాసరపల్లి సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి షఫ్రుద్దీన్, సీతారాంపురం మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, సీతారాంపురం మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు వాహన యజమానులతో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ కె యండి రఫీ

విశాలాంధ్ర -కందుకూరు రూరల్ : కందుకూరు ప్రవేటు వాహనముల యజమానులతో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి వారి కార్యాలయమునందు సమావేశము ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ మాట్లాడుతూ కందుకూరు పరిధిలో 12 కాంట్రాక్టు క్యారేజీ బస్సులు ఉన్నాయని తెలుపుతూ కాంట్రాక్టు క్యారేజీ వాహనముల యజమానులకు వాహనము బయలుదేరుటకు ముందుగానే వాహనం పూర్తి మెయింటెనెన్సు చూసుకోవలెనని, వాహనంలో ప్రయాణించే వ్యక్తుల పూర్తి వివరాలు వాహనంలో ఉంచుకోవలెనని అదేవిధంగా వాహనం ధ్రువపత్రాలు అనగా ఫిట్నెస్, పర్మిట్, టాక్స్, ఇన్సూరెన్సు , పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటులో ఉండే విధముగా చూసుకోవలెనని తెలియజేయుట జరిగింది. ప్రతి ఒక్క వాహనంలో తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్స్ ఉండవలెనన్నారు. అదేవిధంగా శబరిమల సీజన్ కావునా తీసు కోవలసిన తగు జాగ్రత్తలు, పలు సూచనలు చేశారు. శబరిమల భక్తులకు వారు వెళ్లి వచ్చు వరకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా వారిని సురక్షితముగా గమ్యస్థానములకు చేర్చాలని వారి పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని తెలియజేశారు.

వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినోత్సవం

విశాలాంధ్ర కందుకూరు రూరల్ : ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51.వ జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని 51. కేజీల భారీ కేకును వేలాదిమంది వైకాపా కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరాయంగా కృషి చేస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీగా నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలివచ్చారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ముత్తుకూరు :రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ జన్మదిన వేడుకలు గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందుల వెంకట రమణయ్య, స్థానిక నాయకులు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నవీద్ భాషలు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు నడవడి ముత్యం గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి కృషి చేస్తున్నారనీ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా అనేక సంస్కరణ చేపట్టి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైసిపి పార్టీ ప్రజలు తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లూరు సర్పంచ్ పర్ల కొండ ప్రతాప్, నాయకులు గండవరపు సూరి, సాయి హర్ష, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యవసరాలు పంపిణీ

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని స్టేట్ పేటలో ఉన్న మదర్ థెరీసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు గురువారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని బడ్జెట్ మెమోరియల్ చర్చి ఎగ్జిక్యూటివ్ నెంబర్ నల్లిపోగు ప్రసాద్ ఈ వస్తువులను అందజేశారు. మదర్ థెరీసా ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ మధ్య కాలంలో చేస్తున్న సేవా కార్యక్రమాలన్నీ తనకు తెలుస్తున్నాయని, నిత్యం నిరుపేదలకు భోజనం వండి పెట్టడం, వారికి దుప్పట్లు, దుస్తులు అందజేయటం ఇలాంటి కార్యక్రమాలు తనకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకురాలు నందవరం జయసుధ, ఏబీఎన్ చర్చి సంఘ కాపరి పి సుధీర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ రోబర్ట్ ప్రభాకర్, సునీల్ సామ్రాట్ జోసెఫ్ రోశయ్య విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పంచముఖ శక్తి గణపతి ఆలయమొదటి వార్షికోత్సవం

విశాలాంధ్ర -మర్రిపాడు :మండలపరిధిలోని డీసీపల్లి గ్రామంలో వెలసిన శ్రీ పంచముఖ శక్తి గణపతి ఆలయ మొదటివార్షికోత్సవాన్నీ గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ముందు ఏర్పాటు చేసిన చండియాగంలో భక్తి శ్రద్ధలతో భక్తులు పాల్గొన్నారు. మొదటి వార్షికోత్సవ సందర్భంగా వేదపాండితులు వేదమంత్రాలతో యాగం చేయగా మహిళాలు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పంచముఖ శక్తి గణపతి దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూజారులు ఆలయ గోపురమునకు అభిషేకం నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్దలతో గుడి చుట్టూ ప్రదక్షణాలు చేసి గుమ్మడికాయ కొట్టారు. వార్షికోత్సవ సందర్భంగా భక్తులకు చెన్నారెడ్డి మాల్యాద్రి రెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత సంకల్పయాత్ర ఈనెల 23వ తేదీ నుండి వలేటవారిపాలెం మండలం లో ప్రారంభం అవుతుందిషెడ్యూల్ కాకుటూరు ఈనెల 23వ తేదీ బడేరు వారి పాలెం నూకవరం 24వ తేదీ నూకవరం పోకూరు 26 శాఖవరం కొండ సముద్రం 27 శామీర్ పాలెం. ఉప్పలపాడు 28 పోలేని పాలెం లింగపాలెం 29 అంక భూపాలపురం వలేటివారిపాలెం 30 అమ్మపాలె చుండి 31 పోలినేని చెరువు అయ్యవారిపల్లి జనవరి ఒకటో తేదీ నలదలపుర్ కలవల్ల రెండో తేదీ కేంద్ర ప్రభుత్వ పదకములకు సంబంధించి వికసిత్ భారత సంకల్పయాత్ర ప్రోగ్రాం పైన చూపబడిన విధముగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జరుగును కనుక ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలు గ్రామపంచాయతీ సర్పంచులు మరియు వార్డు సభ్యులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎంపీడీవో షేక్ రఫీక్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

జూనియర్ కళాశాలకు పదిబస్తాల బియ్యం వితరణ

విశాలాంధ్ర-బిట్రగుంట:బోగోలు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోవిద్యనభ్యసిస్తున్నబాల బాలికలకుకాంద్ర యువనేస్థం అద్యక్షుడు సతీష్ నాయుడు యానాది సంఘాల మహాకూటమిరాష్ట్రఅధ్యక్షులు బాపట్ల వెంకటపతి చేతులమీదుగా గురువారం పదిబస్తాలబియ్యం అందజేయడంజేశారు. కార్యక్రమం అనంతరం వెంకటపతి మాట్లాడుతూ కాంద్ర సతీష్ నాయుడు నాగులవరంలో జన్మించిఉన్నతచదువులు చదువుకొని హైదరాబాదులో సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల వారికి తనవంతు సహాయం చేసి ఆదుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు నేటిసమాజంలో ఎందరో కోట్లరూపాయలు గడించినా పేదవారికిసహాయం చేయాలనే ఆలోచన కొందరికే ఉంటుందనిఅందులో సతీష్ నాయుడులాంటివ్యక్తులు కొందరే ఉంటారన్నారు సామాజిక సేవ చేయాలనే సంకల్పం ఆలోచన అందులో పేద ప్రజలకు వారి అవసరాల నిమిత్తం తెలుసుకొని సహాయ సహకారాలు అందించడం లో కాంద్ర సతీష్ నాయుడు గత రెండు సంవత్సరాలుగా కావలి నియోజక వర్గ ప్రాంతంలో విద్య పరంగా ఆరోగ్యపరంగా ఇతర సమస్యల పట్ల వారు దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే స్పందించి ఆదుకోవడం మంచి పరిణామం ఉన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బిజినెస్ అండ్ మోనిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ముదిగుండ్ల మాలకొండ రెడ్డి అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత యానాది సంఘాల మహా ఓటమి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బాపట్ల సత్యవతి యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు జయం పూ కనకయ్య జూనియర్ కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : జిల్లా స్థాయిలో కౌశల్ 2023 క్విజ్ విజేతలైన ప్రభుత్వ పాఠశాలల పలువురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ సందీప్ కుమార్ తెలిపారు. ఈ క్విజ్ పోటీలలో జెడ్ పి హెచ్ ఎస్ వింజమూరులోని గుండె మడకల, నెల్లూరు రూరల్ పరిధిలోని సౌత్ మోపూరు, జలదంకిలోని బైకాక పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. పోటీలైన పోస్టర్ కాంపిటీషన్, జనరల్ థీమ్ పోటీలకు విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నట్లు తెలిపారు. మర్లపూడి, అమ్మవారిపాలెం, దూబగుంట, మహమ్మదాపురం తదితర ప్రాంతాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహ బహుమతులను అందజేసినట్లు తెలిపారు. హేమంత్, కుసుమ, మౌనిక, హైందవ, భావన, వావిల్ల హలో గురు విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ బహుమతి ప్రదానోత్సవ ముగింపు కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖాధికారి ప్రసన్న లక్ష్మి, డైరెక్టర్ కుమార్, ప్రొఫెసర్ గాయత్రి, కౌశల్ జిల్లా సమన్వయ కర్త ప్రసాద్, డైట్ ప్రిన్సిపాల్ రమేష్, ఎంఈఓ మురళీధర్, అధ్యాపకులు కడియాల పద్మారాణి, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముంగమూరులో పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని బిట్రగుంట ముంగమూరులో గురువారం అంగనవాడి కేంద్రాలలోని లబ్ధిదారులకు కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధి కారిని సౌజన్య సెక్టారు సూపర్వైజర్ కోటే శ్వరితో కలిసి పౌష్టికాహారం పంపిణీ చేశారు గత పది రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మెలో పాల్గొంటూ విధులకు హాజరు కాకపోవడంతో గ్రామంలోని గర్భవతులు బాలింతలకు పౌష్టికాహారం అందకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది సహకారంతో లబ్దిదారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యదర్శి కొండయ్య ఇంజనీరింగ్ సహాయకుడు సూర్య పాల్గొన్నారు.

డా. పెరుగు రామకృష్ణకు గోల్డెన్ ఈగల్ అవార్డు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : లాటిన్ అమెరికా దేశమైన పెరూలోని విశ్వ విఖ్యాత సాహితీ సంస్థ హిస్పానో ముండియన్ యూనియన్ ఆఫ్ రైటర్స్,వరల్డ్ అకాడెమీ ఆఫ్ లిటరేచర్ హిస్టరీ ఆర్ట్స్ అండ్ కల్చర్ ప్రపంచ వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతిభావంతులైన కవులకు గోల్డెన్ ఈగల్ అవార్డు అంతర్జాలం ద్వారా అందచేశారు.నెల్లూరేయులైన ఆంధ్ర ప్రదేశ్ అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,అంతర్జాతీయ కవి సుమారు 300 మంది వివిధ భాషలప్రపంచ కవుల సరసన ఈ అవార్డు అందుకున్నారు.యువ తెలుగు తమ కవితలు ప్రపంచ భాష అయిన ఆంగ్లం లో అనువదించుకుంటే ఇలా విశ్వ కవులకు దగ్గరయ్యే అవకాశం ఉంటుందన్నారు.డా పెరుగు ఇప్పటికే పలుదేశాలనుండి ఇలా పురస్కారాలు పొందినట్లు చెప్పారు. తనతో పాటు చండీఘర్ కి చెందిన భారతీయ ఆంగ్ల కవిడా జెర్నైల్ సింగ్ ఆనంద్ కూడా ఈ అవార్డు అందుకున్నారన్నారు.తనకు అవార్డు అందచేసిన సంస్థ అధ్యక్షులు కార్లోస్ హుగో గ్యారిడన్ చాలెన్,జీనెట్ యురేకా టిబర్షియో లకు రామకృష్ణ ధన్యవాదాలు తెలిపారు..!

ముగిసిన చెకుముకి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర - కావలి : పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి రెడ్ క్రాస్ భవన్ లో కావలి పట్టణ జన విజ్ఞాన అద్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం కావలి పట్టణ, మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ ప్రశ్నపత్రాలను ఆవిష్కరించి జనవిజ్ఞాన వేదిక ఆశయాలను, శాస్త్రీయ దృక్పథాన్ని వ్యాప్తిచేయడం కోసం జనవిజ్ఞానవేదిక రెండు దశాబ్దాలకు పైగా చేస్తున్న కృషిని గురించి చెప్పి, ప్రజలు జనవిజ్ఞాన వేదికలో ముమ్మరంగా సభ్యులుగా చేరి, మూఢ విశ్వాసాల నిర్మూలన చేస్తూ సమాజాభివృద్ధిలో పాలుపంచుకోవాలని చెప్పారు. జనవిజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రథమస్థానంలో నిలిచిన విజేతలైన టీమ్ లోని ముగ్గురిని జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి చెకుముకి పరీక్ష తేది, పరీక్ష స్థలం త్వరలోనే తెలియజేస్తామన్నారు. నేడు జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో 29 పాఠశాలల నుండి ముగ్గురు ఒక టీముగా 87 విద్యార్థులు హాజరయ్యారు. జనవిజ్ఞాన వేదిక సభ్యులు జానకిరామ్, కల్లయ్య, జాన్, సి.శారద, ఏంవిఎన్ ప్రసాదరావు, ఖాదర్ బీ, మొగల్ సలీం, యస్ కే భాషా, ట్రెజరర్ సుబ్బరాయశర్మ , వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. కావలి టౌన్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ బహుమతి మున్సిపల్ స్కూల్ 8వ వార్డు, ద్వితీయ బహుమతి 4వ వార్డు ముబిసిపల్ హై స్కూల్, మూడవ బహుమతి ఎపి టిడబ్ల్యూఎస్ బాలుర పాఠశాల, కావలి ప్రైవేట్ పాఠశాల ల విజేతలుగా ప్రథమ బహుమతి .శ్రీ చైతన్య టెక్నో స్కూల్, ద్వితీయ బహుమతి ఐఏఎస్ స్కూల్, తృతీయ బహుమతి నలంద టాలెంట్ స్కూల్, కావలి రూరల్ మండల పాఠశాలల్లో ప్రథమ బహుమతి జడ్పిటిసి సర్వాయపాలెం, ద్వితీయ బహుమతి జడ్పిటిసి ముసునూరు, తృతీయ బహుమతి జడ్పిటిసి గౌరవరం నిలిచారు.

అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి జంటగా నటించిన

మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చూడండి

విలువైనబహుమతులుగెల్చుకోండి

ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!

విశాలాంధ్ర-నెల్లూరు: వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో! మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుంది. పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా ? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి ? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అన్విత ప్రయాణం తప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది. అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ, తులసి, మహేష్ ఆచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. మహేష్ బాబు.పి దర్శకత్వం, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్న ఈ సినిమాను మీరూ మిస్సవకండి ! వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ను మరింత ఉత్సాహపరిచే విషయం ఏమిటంటే, జీతెలుగులో సినిమా ప్రసారం సమయంలో, ఛానల్ ఒక ఆకర్షణీయమైన పోటీని నిర్వహిస్తోంది. సినిమా ప్రసారం అంతటా ప్రేక్షకులు ఐదు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కాంటెస్ట్లో పాల్గొనేందుకు వీక్షకులు క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయవచ్చు లేదా ఇచ్చిన నంబర్కు మిస్డ్కాల్ ఇవ్వవచ్చు. ప్రతి ప్రశ్న తరువాత లక్కీ విజేతలకు అద్భుతమైన బహుమతులుఅందజేస్తారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఈ ఆదివారం సాయంత్రం 6గంటలకు జీ తెలుగులో మాత్రమే, తప్పక చూడండి !

ముక్కోటి వేడుకలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాలు వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు ముక్కోటి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టారు ముక్కోటి సందర్భంగా శుక్రవారం ఉదయం కలిశాలతో ఊరేగింపు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు తర్వాత శనివారం నాడు ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉభయ దేవరులతో స్వామి వారు ఉత్తర ద్వార దర్శనం గుండా భక్తులకు కనువిందు చేయనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రసాద్ తెలిపారు